నవభూమి
హైదరాబాద్
19 సెప్టెంబర్,2024 గురువారం | పేజీలు:10
www.epaper.navabhoomi.in



# ప్రపంచ దేశాలకు ధీటుగా తెలంగాణ

## ❑ పెట్టుబడులకు స్వర్గధామంగా హైదరాబాద్: రేవంత్

**హైదరాబాద్:** చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో కొత్త ఎంస్ఎంఈ పాలసీ-2024ను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు రేవంత్ సహా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇందులో పాల్గొన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలు, పెట్టుబడుల విస్తరణకు కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటించిన సీఎం అందుకుతగినట్లే పాలసీని రూపొందించారు. ప్రపంచ దేశాలకు ధీటుగా పారిశ్రామిక ప్రగతిని సాధించేందుకు రాష్ట్రంలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారిందని.. అందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలే కారణమని అన్నారు. ప్రపంచ దేశాలకు ధీటుగా రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. "ఎంఎస్ఎంఈలు ప్రధానంగా 6 అడ్డంకులను ఎదుర్కుంటున్నాయి. భూమి, మూలధన లభ్యత, ముడిపదార్థాల అందుబాటు, శ్రామిక శక్తి కొరత, సాంకేతిక సౌకర్యం లేకపోవడం, మార్కెట్‌లతో అనుసంధానం కాలేకపోవడం వంటి అంశాలు రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న సవాళ్లు. ఈ అడ్డంకులను తొలగించడానికి 40 ప్రతిపాదనలు చేశాం"అని రేవంత్ పేర్కొన్నారు.

**20 శాతం ఎంఎస్ఎంఈలకే**

రాష్ట్రంలో రానున్న రోజుల్లో నిర్మించతలపెట్టిన ప్రతి పారిశ్రామిక పార్కులో 20 శాతం ప్లాట్లు ఎంఎస్ఎంఈల కోసం రిజర్వు చేయనున్నట్లు రేవంత్ వివరించారు. వచ్చే 5 ఏళ్లలో ప్రతి జిల్లాలో ఒక పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయబోతున్నామని, అలాగే ఓఆర్ఆర్, ట్రిపులార్ మధ్య 10 పారిశ్రామిక పార్కులను ప్రభుత్వం నిర్మించబోతున్నట్లు చెప్పారు. 10 పార్కులలో 5 ఎంఎస్ఎంఈలు ఉంటాయని.. వీటిలోని ప్రతి ఎంఎస్ఎంఈ పార్కులో 5 శాతం ప్లాట్లు మహిళా పారిశ్రామిక వేత్తలకు 15 శాతం ప్లాట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు రిజర్వ్ చేయనున్నట్లు వివరించారు. అలాగే ఎంఎస్ఎంఈలను సమర్థవంతంగా అమలుపరిచి నిర్వహణ, పర్యవేక్షణ కోసం ఉన్నతస్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

**పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలు.. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తగ్గం: రేవంత్**

కాంగ్రెస్ సర్కార్ పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు MSME లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతోనే MSME పాలసీ-2024 ను ఆవిష్కరించాం. దేశ ఆర్థికస్థితి దెబ్బతిన్న కాలంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టితో ఆలోచించారు. పారిశ్రామిక విధానంలో సరళీకృత విధానాలు తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారు. ప్రపంచంతో పోటీ పడేలా విధి విధానాలు రూపొందించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేశారు. ఆయనకు నా అభినందనలు. పాలసీ డాక్యుమెంట్ లేకుండా ఏ రాష్ట్రం అభివృద్ధి సాధించదు. అందుకే తాజా పాలసీని ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ.. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయాలు లేవు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది. మంచి పనులు ఎవరు చేసినా వాటిని కొనసాగిస్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలపై చర్యలు తీసుకునే విషయంలో వెనకాడబోం. ప్రస్తుతం చదివిన చదువుకు, పారిశ్రామిక అవసరాలకు మధ్య అంతరం ఏర్పడింది. అందుకే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అధునాతన టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి వాటిని రూ.2 వేల 400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇవ్వనున్నాం. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామిక వేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. వీటిని యూనివర్సిటీ నిర్వహణకు ఖర్చు చేసేలా ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేసింది. ప్రభుత్వం చేస్తున్న ఈ పని రాజకీయ ప్రయోజనాల కోసం కాదు" అని సీఎం పేర్కొన్నారు.

**అగ్రికల్చర్ అనేది మన కల్చర్..**

రైతన్నలు వ్యవసాయాన్ని వదలవద్దని సీఎం రేవంత్ కోరారు. కాంగ్రెస్ వచ్చాక వ్యవసాయాన్ని పండగ చేసి చూపించినట్లు చెప్పారు. "రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం. అయినా వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం రైతుల కుటుంబాలకు సరిపోవడంలేదు. తెలంగాణ రైతాంగానికి ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. వ్యవసాయాన్ని వదలొద్దు.. అగ్రికల్చర్ అనేది మన కల్చర్.. వ్యవసాయం చేసే వాళ్లు వ్యవసాయం చేస్తూనే కుటుంబ సభ్యులను ఉపాధి అవకాశాలవైపు మళ్లించండి. వ్యాపారాల్లో రాణించేలా తీర్చిదిద్దండి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేస్తాం. మూసీ అంటే మురికి కూపం కాదు. మూసీని మ్యాన్ మేడ్ వండర్‌గా తీర్చిదిద్దుతాం. మా ప్రభుత్వం గత ప్రభుత్వంలా గడీల మధ్య లేదు. ప్రజల కోసమే పని చేసే సర్కారిది. ప్రజలకు ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయి. అందరి సలహాలు, సూచనలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం. స్వయంసహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేసే ప్రయత్నం చేస్తున్నాం. శిల్పారామంలో 3 ఎకరాల స్థలంలో స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సదుపాయం కల్పిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో నిర్వహణ మహిళల చేతుల్లోపెట్టాం. మహిళా సంఘాలకే స్కూల్ యూనిఫామ్ కుట్టు పని బాధ్యతలు ఇచ్చాం. యూనిఫామ్ ధరను రూ.25 నుంచి రూ.75 చేసి ఆడబిడ్డలను ఆర్థికంగా ఆదుకుంటున్నాం. %మీవీజు%లు బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. వాటికి సంపూర్ణంగా సహకరిస్తాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు.

# పార్కులు కబ్జా

❑ రు.100వంద కోట్ల విలువ చేసే., పది పార్కు స్థలాలను కబ్జా

❑ కోర్టును తప్పుదోవ పట్టిస్తూ,నకిలీ ఏవి రామరాజ్ పేరుతో విక్రయాలు

❑ ముత్తు అనే వ్యక్తి,శ్రీకాంత్ సాహు అనే వ్యక్తికి అమ్మడంపై దుండిగల్ కమీషనర్‌కు,జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు









**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18:( నవభూమి ప్రతినిధి)** మల్లంపేట్ కెవిఆర్ లేఔట్ లో బిఆర్ ఎస్ నాయకుడు నరేష్ మరికొంతమంది కలిసి దాదాపు 100 కోట్ల విలువ చేసే పది పార్క్ స్థలాలు కబ్జా చేసుకుని, కోర్టును తప్పుదోవ పట్టిస్తూ, నకిలీ ఏవి రామరాజు పేరు/ఫోటోతో ముత్తు అనే వ్యక్తితో పార్కు స్థలాలు శ్రీకాంత్ సాహు అనే వ్యక్తికి అమ్మడపై పలుమార్లు దుండిగల్ కమిషనర్ కు, ,కలెక్టర్కు ఫిర్యాదు చేయగా అడిషనల్ కలెక్టర్ అభిషేకాగస్త్య ఉత్తర్వుల ఆధారంగా పార్క్ స్థలాల్లో కూల్చివేతలు చేపట్టగా మధ్యలోనే అడ్డుకున్న ఇద్దరు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల , అనుమతులు రద్దు చేసి కూల్చివేయాలని అడిషనల్ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చిన అమలు చేయని దుండిగల్ కమిషనర్ పాత్ర టిఆర్ఎస్ నాయకులకి అనుకూలంగా పనిచేస్తున్నారు అనే దానిపై హైడ్రా కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. ఆగస్టు 28 రాత్రి %హాచీ% బార్ కాల్పుల ఘటన తర్వాత నిందితుడైన దుండిగల్లో నరేష్ ఆగడాలపై మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి గారిని కలిసి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయగా, తక్షణమే స్పందించిన డిసిపి మలంపేట కెవిఆర్ లేఔట్ లో పార్కుల కబ్జా, ఫోర్జరీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లపై దర్యాప్తు జరపమని ఆదేశించగా, ఇదే సమయంలో కెవిఆర్ లేఅవుట్ వేసిన నిజమైన ఏవి రామరాజు ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐ ఆర్ 737/2024) కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. నరేష్ అనే వ్యక్తి గతంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పై దాడులు , పత్రిక విలేకరులపై దాడులు చేయడమే కాకుండా ఓ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధికి కుడి భుజంగా వ్యవహరించి అన్ని చక్కబెట్టిన నరేష్ రిజిస్ట్రేషన్ కు సహకరించిన ఎస్ఆర్వో , దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ పాత్ర - వారి గ్యాంగ్ అక్రమ ఆయుధం కలిగి ఉండడం కాకుండా వినియోగించడంలో దొరికి రిమాండ్లో ఉన్న వీరుపై పూర్తిస్థాయి విచారణ జరిపి, వీరి వెనక ఉన్న ప్రజాప్రతినిధుల పాత్రపై కూడా విచారణ జరపాలని అదేవిధంగా నరేష్ కొన్న ఆయుధం ఎవరికోసం తెచ్చారు అనే దానిపై లోతైన విచారణ జరపాలని బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్ కోరడం జరిగింది. గతంలో నరేష్ చేసిన ఆగడాలు అక్రమాయుధం విషయంలో జీడిమెట్ల -దుండిగల్ పోలీసు అధికారులు ముఖ్యంగా మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి భవిష్యత్తులో నరేష్-వర్గ మళ్లీ నేరాలు చేయకుండా అరికట్టడంలో చూపిస్తున్న శ్రద్ధకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్, ముఖేష్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు ఈరోజు నుండిగల్ పోలీస్ అధికారులను కలిసి రావడం జరిగింది .ఈరోజు 11.30 కు దుండిగల్ పోలీస్ స్టేషన్ కి ఎల్ ఎన్ బార్ వద్ద అక్రమ ఆయుధంతో దాడి చేసిన ప్రథమ ముద్దాయి నరేష్ కెవిఆర్ లేఔట్ నందు పార్కుల ఆక్రమణ అమ్మకాలపై డీసీపీ కోటిరెడ్డి కి ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీస్ స్టేషన్ లో వాంగ్మూలం ఇవ్వడం జరుగుతుంది. నిందితులపై సరైన విచారణ జరుగుతున్న డిసిపి కోటిరెడ్డి కి ధన్యవాదాలు..దుండిగల్ పోలీసులు ఇప్పటికే మల్లంపేట్ కె.వి.ఆర్ పార్క్ ఆక్రమణలపై కేసు నమోదు చేశారు, మేమిచ్చిన డిసిసి కి ఇచ్చిన ఫిర్యాదు కూడా దానికి జత చేస్తామని చెప్పడం జరిగింది.

# ఘనంగా వినాయక నిమజ్జనం



**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి** రైసింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాస్బాగ్ హయత్ నగర్ డివిజన్ పరిధిలో పోలీస్ స్టేషన్ ఎదురుగా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ ప్రతిరోజు ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమాలు ఈ కాలనీ ప్రజలందరికీ గణనాథుని ఆశీస్సులు ఉండాలని పూజా నిర్వహణ గణపతి పూజ మొదటగా నిర్వహించిన వారికి ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు సంపదని కలిగిస్తుంది అందుకని భక్తిశ్రద్ధలతో ఈ పూజా కార్యక్రమాల నిర్వహణ అని యూత్ సభ్యులు తెలియజేశారు కాలనీవాసులందరికీ అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు యూత్ సభ్యులు డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా కాలనీ మొత్తం తిరిగే సందర్భంలో మంగళ హారతులు కొబ్బరికాయలతో స్వాగతం పలికారు యువకులు పిల్లలు ఉత్సాహంతో డాన్సులు వేస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశాము

# నీలాద్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు



**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి:** ఆరోగ్యమే మహాభాగ్యము అను నినాదంతో మన నీలాద్రి సూపర్ స్పెషలిటీ హాస్పిటల్(మాక్సికేర్) వారి సౌజన్యంతో హాయత్నగర్ డివిజన్ పరిధిలోని కాస్బాగ్ లో పెద్దలు మరియు రైజింగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ వారి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు జరుగుతున్నది. 200 మంది కి వైద్య సేవలు ఇక్కడ ఉచితంగా అందించాము బీపీ షుగర్ టెస్టులు ఉచితంగా చేసి నిర్ధారణ చేసిన దాని ప్రకారం గా మందుల పంపిణీ కూడా ఉచితంగా అందించాము యూత్ సభ్యులను నీలాద్రి హాస్పిటల్ యాజమాన్యాన్ని ఉచిత సేవలను అందించినందుకు వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ పి జితేందర్ రెడ్డి ఉపేందర్ రెడ్డి శ్రీకాంత్ యాదవ్ సందీప్ ముదిరాజ్ డాక్టర్ ఆర్ శివ( జనరల్ ఫిజీషియన్) తదితరులు పాల్గొన్నారు

# ఎంఎస్ఎంఈ పాలసీ- 2024 ఆవిష్కరణ కార్యక్రమం



**హైదరాబాద్, సెప్టెంబర్ 18, నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఎం ఎస్ ఎం ఈ పాలసీ-2024 ఆవిష్కరణ కార్యక్రమం. ముఖ్య అతిధిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు.













## జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ మౌలాలి

# హౌసింగ్ బోర్డు కాలనీ ఇందిరా నగర్ కమిటీ ఏర్పాటు



**హైదరాబాద్, సెప్టెంబర్ 18, నవభూమి ప్రతినిధి-** జై స్వరాజ్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ ఆయా ఏరియా కమిటీలను ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే అనేక కమిటీలను ఏర్పాటు చేసిన జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ ఈ రోజు హైదరాబాదులోని మౌలాలి, హెచ్ బీ కాలనీ ఇందిరా నగర్ కమిటీని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ ప్రకటించారు. జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం ఆదేశానుసారం ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్ నేతృత్వంలో ఈ కమిటీకి రూప కల్పన జరిగింది. మొత్తం 23 మందితో ఇందిరా నగర్ కాలనీ కమిటీని ప్రకటించారు. జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ ఇందిరా నగర్ కాలనీ కమిటీ అధ్యక్షుడుగా ఇంజ గణేష్, ఉపాధ్యక్షులుగా చింత సుధాకర్, చింత అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చేర్యాల భాను ప్రసాద్, సహాయ కార్యదర్శిగా భూపతి బాల్ రాజ్, కోశాధికారిగా టేకులపల్లి దయాకర్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎర్రవెల్లి భాస్కర్, ప్రచార కార్యదర్శులుగా ఇటికాల ప్రభాకర్, సోమారం స్వామి, ఇరుగు కళ్యాణ్, కమిటీ మెంబర్లుగా కె. వెంకట్రావు, జి. సుమన్, డి. లక్ష్మణ్, బి. భాస్కర్, ఏ. దయాకర్, సీహెచ్ జయరాజ్, సీహెచ్ బాబు, ఏ. సురేందర్, ఎస్. సాగర్, సీహెచ్ కృష్ణ, ముఖ్య సలహాదారులుగా ఎర్రగుంట చంద్ర మౌళి, కోట శ్రీశైలం, ఎర్రవెల్లి బాబు తదితరులను ఎన్నుకున్నారు. ఇందిరా నగర్ కాలనీలోని సుమారు 200 మంది భవన నిర్మాణ కార్మికులు ఏకగ్రీవంగా ఈ కమిటీని ఎన్నుకోగా కాసాని శ్రీనివాసరావు గౌడ ప్రకటించారు. అసంఘటిత కార్మికులకు 250 గజాల ఇంటి స్థలం లేదా డబుల్ బెడ్రూం ఇల్లు, లేబర్ కార్డులు, నెలకు కనీసం పది రోజుల పని దినాలు తదితర డిమాండ్ల సాధనకు జై స్వరాజ్ పార్టీ చేస్తున్న పోరాటాలు నచ్చి తాము పార్టీలో చేరినట్లు కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు. పేదలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేస్తున్న జై స్వరాజ్ పార్టీని వాడ వాడలకు తీసుకుని వెళ్తామని ఇందిరా నగర్ కాలనీ కమిటీ అధ్యక్షుడు ఇంజ గణేష్ పేర్కొన్నారు. తనతో పాటు మిగతా కార్మికులకు జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ లో బాధ్యత కల్పించినందుకు పార్టీ అధినేత కేఎస్ఆర్ గౌడ, ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం, రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్, పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్ లకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## జేఎన్టీయూ యూనివర్సిటీ ఉద్యోగి

# పరాంకుశం నారాయణరావు ఆకస్మిక మృతి

- నారాయణ రావు మృతితో యూనివర్సిటీలో విషాద ఛాయలు
- ఎక్కడ ఉద్యోగం నిర్వర్తించినా పలువురి మన్ననలు
- పలువురికి సహాయపడే మనస్తత్వం గలవాడిగా పేరు
- ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే నారాయణరావు మరణ వార్త తో విషాదఛాయలు
- నేడు శేరిలింగంపల్లి పాపి రెడ్డి కాలనీలో దహన సంస్కరణలు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** జేఎన్టీయూ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పరాంకుశం నారాయణరావు మంగళవారం తెల్లవారుజామున అశోక్ నగర్ లోని తన నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామంలో 1965 జన్మించిన నారాయణరావు ఉద్యోగరీత్యా హైదరాబాద్ లో స్థిరపడ్డాడు. బీఏ, బీఈడి తెలుగు పండిట్ ను పూర్తి చేసిన నారాయణరావు పలు పాఠశాలలో తెలుగు టీచర్ గా పని చేశారు. 1990 నుండి 2006 వరకు అశోక్ నగర్ లోని ఫాదర్ స్కూల్లో తెలుగు పండిట్ గా పనిచేశారు. 2006 నుండి 2009 ఎల్లంకి కాలేజ్ లో పనిచేశారు. తాను ఎక్కడ ఉద్యోగం నిర్వర్తించినా పాఠశాలలోని పిల్లలతో పాటు పలువురి మన్ననలను పొందటం ఆయన ప్రత్యేకత. నారాయణరావు తెలిసిన వారితో పాటు బంధువులలో పలువురికి సహాయపడే మనస్తత్వం గలవాడిగా పేరుపొందారు. నారాయణరావు ఆల్ ఇండియా రేడియోలో ఎన్నో కథనాలు, కవితలతో శ్రోతలను ఆకట్టుకున్నారు. పరాంకుశం నారాయణ రావు జేఎన్టీయూ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ లో జూనియర్ అసిస్టెంట్ గా 15 సంవత్సరాల నుండి విధులను నిర్వర్తిస్తున్నారు. అనతి కాలంలోనే నారాయణరావు యూనివర్సిటీలో పలువురి ప్రశంసలను పొందారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే నారాయణరావు మరణ వార్త విని జేఎన్టీయూ సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మరణ వార్తను పలువురు జీవించుకోలేకపోతున్నారు. అటూ తన స్వగృహమైన జక్కేపల్లి గ్రామంలోనూ..యూనివర్సిటీలో విషాదఛాయలు అలుముకున్నాయి. అధ్యాపకులు, విద్యార్థులు నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నారాయణ రావుకు భార్య మాధవి, కుమారుడు ధార్మిక్ శ్రీవత్సవ్, తల్లి లక్ష్మి, సోదరుడు నరసింహారావు, సోదరి కవిత లు ఉన్నారు. నారాయణరావు దహన సంస్కరణ కార్యక్రమాలు శేర్లింగంపల్లి పాపి రెడ్డి కాలనీలో జరుగుతాయని, గురువారం ఉదయం 9 గంటల నుండి అశోక్ నగర్ లోని తన నివాసం నుంచి ప్రారంభం అవుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు

# మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18( నవభూమి ప్రతినిధి)** ఏఐసీసీ అగ్రనాయకులు పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారిపై గత కొద్ది రోజులుగా బిజెపి శివసేన నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ .టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన నిరసనను తెలియజేసిన.కాంగ్రెస్ నాయకులు టిపిసిసి రాష్ట్ర ప్రధాన, కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి తో పాటు,ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్ బేగ్ , రషీద్ భాయ్ , కృష్ణ గౌడ్ , లాల్ మహమ్మద్‌లి మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# టీపీసీసీ ఎస్సీ శాఖ రాష్ట్ర కన్వీనర్‌గా బి.వై సుదేష్ కుమార్



**ఖైరతాబాద్ సెప్టెంబర్ 18 (నవభూమి ప్రతినిధి)–** తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీనాగరిగారిప్రీతం చైర్మన్, ఎస్సీ శాఖఆర్డర్ బీవై సుదేష్ కుమార్ మీరు తక్షణమే అమలులోకి వచ్చేలా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీడిపార్ట్‌మెంట్ కన్వీనర్,గా, నియమితులవుతున్నారని తెలియజేసేందుకు నేనుఎంతో సంతోషిస్తున్నాను.మా ప్రియతమ నాయకులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే, గౌరవనీయులైన ఏ ఐ సి సి. రాహుల్ గాంధీ జీ, ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాజేష్ లిలోథియా జీ ఆశయాలను నెరవేర్చేందుకు మీరు కాంగ్రెస్ పార్టీ సంస్థను సమర్థవంతంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తారని నేను ఆశిస్తున్నాను మరియు విశ్వసిస్తున్నాను. ఏ ఐ సి సి ఎస్సి విభాగం చైర్మన్,%అ% రేవంత్ రెడ్డి, గౌరవనీయులైన ముఖ్యమంత్రి %డ% ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, గౌరవనీయమైన డిప్యూటీ, మరియు అన్ని జిల్లా నాయకుల సమన్వయంతో.శుభాకాంక్షలతో మీ ప్రయత్నాలలో మీరందరూ విజయం సాధించాలని కోరుకుంటున్నాను.మీ.సీనియర్ కాంగ్రెస్ వాది నాగరి గారి ప్రీతం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ సంతోషం వ్యక్తం చేశారు.

# సంక్షేమ సంఘాలకు మద్దతు: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18(నవభూమి ప్రతినిధి)–** జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎన్ క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులంతా ఐకమత్యంగా ఉంటూ అసోసియేషన్ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దందమూడి ఎన్ క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ వేణు గోపాల్, కోశాధికారి నాగరాజు పుప్పాల, ఇందిరా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వినయ్ మిశ్రా, స్వరూప లు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష 35 వేలకు పలికిన నవ యువ యూత్ అసోసియేషన్ గణేష్ లడ్డు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏవీబీ పురం రోడ్ నెంబర్ 7 నవ యువ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ని ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గణేష్ లడ్డు వేలంలో మాజీ ఆలయ అధ్యక్షులు ఆర్ వాసు ఒక లక్ష 35 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు.

# సనత్‌నగర్ నియోజకవర్గంలో 200 కంటే ఎక్కువ ఇళ్ళు తాగునీటి కలుషితమైన సమస్యతో ఇక్కట్లు









**ఖైరతాబాద్, సెప్టెంబర్ 28 (నవభూమి ప్రతినిధి),** సనత్నగర్ నియోజకవర్గంలో 200 కంటే ఎక్కువ ఇళ్ళు తాగునీటి కలుషితమైన సమస్యతో ప్రభావితమయ్యాయి, ఇందులో కాలువ నీరు మిక్స్ అయ్యింది. ఈ సమస్య డిఎన్ఎమ్ కాలనీలో చోటుచేసుకుంది, అక్కడ స్థానికులు నిన్న హెచ్ఎమ్ఎడబ్ల్యూఎస్ఎస్బి ద్వారా తాగునీటి సరఫరా పొందారు. వారు నీటి నల్ల నుంచి నల్లని నీరు రావడం గమనించి, ఈ విషయాన్ని అధికారులకు మరియు సనత్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ కోటా నీలిమకి తెలియజేశారు. ఈ రోజు, హెచ్ఎమ్ఎడబ్ల్యూఎస్ఎస్బి బృందం కెమెరాల ద్వారా ప్రాంతాన్ని సమగ్రంగా పరిశీలించింది మరియు లోపాన్ని గుర్తించే పనిలో ఉంది. ఈ పని కొనసాగుతున్నప్పుడు, నీలిమ గారు స్థానికులకు తాగునీరు ట్యాంకర్ల ద్వారా అందించాలని కోరారు. ఈ విభాగపు అధికారులు మరియు డిఎన్ఎమ్ కాలనీ స్థానిక నాయకులు ఈ సమస్యను నివారించడానికి సహకరించారు, ఇది పిల్లలు సహా అందరికీ ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారే అవకాశముంది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం చాలా ఏళు ్లగా ఇలాంటి సమస్యలను కలిగిస్తోంది. సంబంధిత శాఖలతో కలిసి తక్షణ, దీర్ఘకాలిక పరిష్కారాలను ఎప్పటికప్పుడు చేపడుతున్నామని కోట నీలిమ పేర్కొన్నారు

# మేదర కులస్తుల సంక్షేమం కోసం వెంటనే ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- మేదర కులస్తుల సంక్షేమం కోసం వెంటనే 1000 కోట్లతో ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సబ్సిడీపైన వెదురును సరఫరా చేయాలి
- జంట నగరాల మహేంద్ర సంఘం అధ్యక్షులు రేషం, మల్లేష్ డిమాండ్




**హైదరాబాద్ సెప్టెంబర్ 18, నవభూమి ప్రతినిధి–** మేదర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 1000 కోట్లతో మేదర ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి మేదర కులస్తులకు సబ్సిడీ పైన వెదురును సరఫరా చేయాలని జంట నగరాల మహేంద్ర సంఘం అధ్యక్షులు రేషం మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం చిక్కడపల్లిలో జంట నగరాల మహేంద్ర సంఘం కార్యాలయంలో జంట నగరాల మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంఘం అధ్యక్షులు రేషం మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రం లోని భీడు భూములను వెదురు పెంచేందుకు ప్రతి కుటుంబానికి 5 ఎకరాలు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. ఉచితంగా వెదురు మొక్కలను సరఫరా చేయాలని పేర్కొన్నారు. వెదురు సహకార సంఘాలను పునర్ నిర్మించాలని కోరారు. మేదర కులస్తులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి నియమించాలని ఇందులో మెదర కులస్తులకే ఆకాశం కల్పించాలని కోరారు. రాబోయే అన్ని ఎన్నికల్లో మేదర కులస్తుల జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని కోరారు. హైదరాబాదులో ని ఉప్పల్ బాగాయతులో మేదర ఆత్మగౌరభవనానికి కేటాయించిన స్థలంలో భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. మేదర కులస్తులకు వెదురు అల్లికల పైన ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లి గురుమూర్తి కోశాధికారి కైలాష్ కుమార్, ఉపాధ్యక్షులు పిల్లి రాంకుమార్ ప్రచార కార్యదర్శి కే నర్సింగరావు వర్కింగ్ ప్రెసిడెంట్ పాతకోటి సూర్య ప్రకాష్ సంయుక్త కార్యదర్శి పి రామకృష్ణ సభ్యులు జే శ్యామ్ కుమార్ కె రమేష్ ఏ ప్రసాద్ పి రాజగోపాల్ ని సత్యనారాయణ , పి మహేందర్, జె,చందర్ ,వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ

**జూలురుపాడు, సెప్టెంబర్ 18 ( నవభూమి)** ఖమ్మం జిల్లా ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్ పదవ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధ వారం బాలికలకు సుమారు యాభై వేల రూపాయల విలువ గల పది సైకిళ్లను పంపిణీ చేశారు.క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారు.ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ బండి నాగేశ్వర రావును పాఠశాల ఉపాధ్యాయురాలు శాంత కుమారి సంప్రదించి దూర ప్రాంతాల నుంచి వస్తున్న బాలికల ఇబ్బందిని వివరించారు.స్పందించిన నిర్వాహకులు పది మంది విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేసి దాతలు రవి దేవి శెట్టి కి కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్ట్ కాలనీలో కనీస సదుపాయాల కల్పనను కృషిచేస్తా : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 18:(, నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి జర్నలిస్ట్ కాలనీకి చెందిన జర్నలిస్టులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాద పూర్వకంగా కలిసి కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఇప్పటికే జర్నలిస్టు కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, మంచినీటి సరఫరా వంటి వసతులను కల్పించామని, రాబోయే రోజుల్లో కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణము, పిల్లల పార్కు, చెర్ల ఎల్లమ్మ దేవాలయానికి రోడ్డు వంటి అభివృద్ధి పనులను చేపట్టి జర్నలిస్ట్ కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆస్కాని మారుతి సాగర్, జర్నలిస్టులు లాలయ్య, దేవేందర్, కృష్ణారావు, మారుతి కుమార్, గోవిందరావు, గణేష్, రమేష్, శ్రీనివాసరావు, జగదీష్ గుప్త, మల్లికార్జున్, జీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18 (నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ లో కాంగ్రెస్ నాయకులు జానయ్య ఏర్పాటు చేసిన వినాయకుడిని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డాక్టర్ అవిస్సే జేమ్స్, పెంటయ్య, అమరబాబు,అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం కుమారి ఆంటీ రూ.50 వేలు

**ఎల్బీనగర్–నవభూమి ప్రతినిధి:** వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి ప్రముఖ 'కుమారి ఆంటీ ఫుడ్స్' నిర్వాహకురాలు కుమారి 50వేల రూపాయల విరాళం అందించారు. ఆపదలో ఉన్న వారిని గుర్తించి ఆర్థిక సహాయం చేయడం గొప్ప విషయం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి చెక్కు అందజేశారు. బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వ సహాయ కార్యక్రమాలకు అండగా నిలుస్తూ విరాళం అందించినందుకు కుమారి కుటుంబాన్ని ముఖ్యమంత్రి అభినందించారు.




## రు.100వంద కోట్ల విలువ చేసే
# పది పార్కు స్థలాలను కబ్జా


- అడిషనల్ కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ,బీఆర్ఎస్ నాయకులకు అనుకూలంగా పనిచేశారు: బిజెపి నాయకుల విమర్శ
- ఓ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధికి కుడిభుజంగా పనిచేసి, అన్ని చక్కబెట్టిన నరేష్ రిజిస్ట్రేషన్‌కు సహకరించిన ఎస్ ఆర్ఓర్వో- కమిషనర్‌పై , వారి వెనుక ఉన్న గ్యాంగ్‌పై , ప్రజాప్రతినిధుల పాత్ర పై పూరి స్థాయి విచారణ జరపాలి: బిజెపి నాయకుల డిమాండ్,
- కేవిఆర్ లేవుట్‌పై హైడ్రాకు ఫిర్యాదు చేస్తాం : బిజెపి నాయకులు
- కెవిఆర్ లేఔట్ పార్కుల కబ్జాపై ఫలించిన పోరాటం..ఆకుల సతీష్
- కదిలిన మల్లంపేట్ సతీష్ లేవుట్ పార్కు కబ్జాలు కదా..




















## వాజపేయి నగర్ ఆర్‌యుబి పనులు
# యుద్ధ ప్రాతిపదికన చేసేందుకు చర్యలు తీసుకోండి

- ఎంపీ 'ఈటల' ను కోరిన ఎమ్మెల్యే 'మర్రి'
- రైల్వే చక్రబంధం నుంచి మల్కాజిగిరి ప్రజలకు విముక్తి కల్పించేందుకు కలిసి పని చేద్దాం

**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** రైల్వే చక్రబంధం నుంచి మల్కాజిగిరి ప్రజలకు విముక్తి కల్పించేందుకు పార్టీలకతీతంగా కలిసి పని చేద్దామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఒక కోటి 86 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సఫిల్ గూడ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైల్వే శాఖ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినది కాబట్టి ఎంపీగా ఉన్న మీరు మల్కాజిగిరి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన వాజపేయి నగర్ రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి పనులను వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ రైల్వే సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఆయన



స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ల కార్పొరేటర్లు శ్రవణ్ ,రాజ్యలక్ష్మి, సునీత రాము యాదవ్, డివిజనల్ రైల్వే మేనేజర్ విష్ణోయి, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## సిఎం, ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌పైనా మరోసారి

# నోటికి వచ్చినట్లు మాట్లాడితే గల్లీలో కొట్టుడు ఖాయం

- పోలీసులు కొడితే బయటకు అమ్మ అయ్యా అని బయటకొచ్చినోడు.35ఎకరాల ఫోర్జరీ కేసులో జైలుకు వెళ్లి వచ్చిన కార్పొరేటర్‌కు ఇంకా సిగ్గు రాలేదా,
- ఫోర్జరీలు చేసి, రాజీవ్ గృహ కల్ప ఎక్స్‌టెషన్ నిందితులు, కూన శ్రీశైలం గౌడ్‌పై మాట్లాడం సిగ్గు చేటు
- బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఒకడేమో బాలనగర్ లాడ్జ్‌లో దొరికాడు,మరో కార్పొరేటర్ ఫైనాన్స్ డబ్బు వాడుకోని సామాన్యలను ముంచాడు
- ఇపుడు రాజకీయాల్లో ఉన్న కార్పొరేటర్లు శ్రీశైలంగౌడ్ భిక్షతో బతుకుతూ, విమర్శిస్తారా,
- కుత్బుల్లాపూర్‌లో రేషన్ షాపులు,, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత శ్రీశైలంగౌడ్‌దే
- కాంగ్రెస్ పార్టీ వల్ల బతికిన వివేకానంద ఫ్యామిలీ,
- అసెంబ్లీ ఎన్నికల్లో వివేక్ టికెట్టు రాకుండా శంభీపూర్ కు వస్తుందని చెప్పి,చివరకు వివేక్ రావడంతో ప్యాకేజీలు తీసుకొని బలవంతంగా పనిచేసిన కార్పొరేటర్లు మీరు కదా,
- వివేక్‌లాంటి వాళ్లు కాంగ్రెస్‌లో ఎంతో మంది ఉన్నారు..
- ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పనిచేసింది కార్పొరేటర్లు కదా, గెలువాగానే మా ఎమ్మెల్యే అంటున్నారు
- హైడ్రాకు భయపడేదీ ఎమ్మెల్యే, కార్పొరేటర్లు, నాయకులే











**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18:( నవభూమి ప్రతినిధి)** మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారిపై పత్రికా విలేకరుల సమావేశంలో నిన్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

మా సీఎం రేవంత్ రెడ్డి పైన, మా నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పైన మరోసారి నోటికొచ్చినట్టు మాట్లాడితే గల్లీలో కొట్టుడు ఖాయం.: మేం కాదు ప్రజలే కొడతారు. పోలీసులు కొడితే అమ్మా, అయ్యా అని బయటికి వచ్చినోడు కూడా ఎగిరెగిరి పడుతుండు 35 ఎకరాల ఫోర్జరి కేసులో జైలుకు వెళ్లి వచ్చినా ఒక కార్పొరేటర్ కి ఇంకా సిగ్గు రాలేదు.

ఫోర్జరీలు చేసి జైలుకు వెళ్లిన నాయకులు, రాజీవ్ గృహకల్ప ఎక్స్టెన్షన్ నిందితులు సైతం కూన శ్రీశైలం గౌడ్ గారిపై మాట్లాడటం సిగ్గుచేటు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు లుచ్చాగాళ్లు.. ఒకడేమో బాలానగర్ లాడ్జిలో దొరికిండు.. ఇంకొకడు ఫైనాన్సు ఆఫీసులో డబ్బులు వాడుకొని సామాన్యుల ముంచిన కార్పొరేటర్ ఇప్పుడున్న కార్పొరేటర్లంతా శ్రీశైలం గౌడ్ పెట్టిన రాజకీయ భిక్షతో బతికి, ఇవాళ ఆయననే విమర్శిస్తారా?కుత్బుల్లాపూర్ లో నాళాలు, రేషన్ షాపులు, ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కూన శ్రీశైలం గౌడ్ గారిదే..

కాంగ్రెస్ పార్టీ వల్ల బతికిన ఫ్యామిలీ వివేకానంద్ ది,

ప్రజలను పీడిస్తూ లుచ్చా పనులు చేస్తున్న కార్పొరేటర్లు.. ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ప్రజాసేవకు ముందుండాలని హెచ్చరిస్తున్నాం.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివేకానందకు టికెట్ రాకుండా ఎమ్మెల్సీ రాజుకు టికెట్ వస్తుందని చెప్పిన కార్పొరేటర్లు, ఎమ్మెల్యే నుండి ప్యాకేజీలు రాగానే బలవంతంగా పనిచేశారు.

ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా పనిచేసింది మీరు కాదా.. ఇప్పుడు గెలవగానే మా ఎమ్మెల్యే అంటున్నారు. హైడ్రాకు భయపడేది కేవలం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు మాత్రమే.

గ్రాడ్యుయేట్ చేస్తేనే మీ ఎమ్మెల్యే విద్యావంతుడా.. ఏమైనా డబల్ పీజీలు, పీ.హెచ్.డి లు చేసిండా.. అంతకంటే విద్యావంతులు మా కాంగ్రెస్ పార్టీలో చాలా మంది ఉన్నారు. మచ్చలేని నాయకుడు కూన శ్రీశైలం గౌడ్. ఆయనపై ఇంకోసారి నోటికొచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బలం ఏంటో చూపిస్తాం బిడ్డా.. ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు బొడ్డు వెంకటేశ్వరరావు, పాలకృష్ణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్నారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంజ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, డిసిసి ఉపాధ్యక్షులు శ్రవణ్, బండి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణా గౌడ్, బుచ్చిరెడ్డి, కూన రఘు గౌడ్, మోతే శ్రీనివాస్ యాదవ్, జయరాం, రషీద్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, పండరి, శివ కుమార్, రాధా కృష్ణ, రహ్మతుల్లా, నాయకులు బాలప్ప, చాంద్ పాషా, రషీద్ బేగ్, కృష్ణ యాదవ్, లాల్ మహ్మద్, మధు సూధన్, తదితర నాయకులు ఉన్నారు.

## ఉద్యమ సూర్యుడు మందకృష్ణ మాదిగను కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పు బిక్షపతి



**ఖైరతాబాద్ సెప్టెంబర్ 18 (నవభూమి ప్రతినిధి), –** ఉద్యమ సూర్యుడు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగని కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పు బిక్షపతి కలసి పలు అంశాలపై చర్చించారు వారికి వర్గీకరణ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు ముప్పు బిక్షపతి

## సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వితరణ

**కొత్తగూడెం సెప్టెంబర్ 18 నవభూమి జిల్లా బ్యూరో:** సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు పాండురంగారావు బంధువులు ఏవీ సుబ్రహ్మణ్యం, అనిత (బెంగళూరు) పదమూడు వేల రూపాయల విలువ చేసే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యా నగర్ విద్యార్థులకు షూస్, టై, బెల్టులు అందజేశారు. అలాగే కోతులు, పిల్లులు రాకుండా పాఠశాల కిటికీలకు ఐరన్ మెష్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెక్రటరీ సురేష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల మౌలిక సదుపాయాలు కొరకు, విద్యార్థులకు కావలసిన నోట్ బుక్స్, షూస్, టై, బెల్టులు సభ్యుల ఆర్థిక సహకారంతో ప్రతి సంవత్సరం అందించడం జరుగుతుందని, అలాగే గతంలో ఈ పాఠశాలకు బెంచీలు, టేబుల్స్ ఏర్పాటు చేసిన ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు ఇటీవల స్వర్గస్తులైన సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ పాఠశాలకు గౌరవాధ్యక్షులు నీరుకొండ హనుమంతరావు గత పదిహేను సంవత్సరాల నుండి అనేక వసతులు



కల్పించడంలో చాలా కృషి చేశారని, అలాగే ముందు ముందు కూడా విద్యార్థులకు అసోసియేషన్ అండగా వుంటుంది అని వివరించారు. కార్యక్రమంలో సభ్యులు అంజనానందం, వెంకటప్పయ్య, సాయిబాబా, శ్రీధర్, ధర్మారావు, కామేశ్వరరావు, విజయమోహన్, మైనేని నాగేశ్వరరావు, మోహన్ లాల్, సోందుబాబు, గురుమూర్తి, నారాయణ గార్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో చేపట్టే

# అభివృద్ధి పనులు దేవాలయాల ప్రాశస్త్యం

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో చేపట్టే అభివృద్ధి పనులు దేవాలయాల ప్రాశస్త్యం, క్షేత్ర విశిష్టతకు భంగం కలగకుండా, చారిత్రక ఆనవాళ్ళు దెబ్బతినకుండా జాగ్రత్తగా చేపట్టాలని అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. రాష్టంలోని ప్రముఖ దైవ క్షేత్రాలైన కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ప్రగతి, వైటిడిఎ ఆధ్వర్యంలో యాదాద్రి దేవాలయ పురోగతికి చేపడుతున్న కార్యక్రమాలు, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్, పలు దేవాలయాల్లో సౌకర్యాల కల్పనపై సెక్రటేరియట్ లోని దేవాదాయ ధర్మదాయ మంత్రిత్వ శాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంత్రి కొండా సురేఖ దేవాదాయశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత రావు, వైటిడిఎ వైస్ చైర్మన్ కిషన్ రావు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకన్న గౌడ్, డిఈఈ ఐశ్వర్య, వైటిడిఎ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్, కంచి కామకోటి వేదపాఠశాల ఛైర్మన్ గోవింద హరి, కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, దేవాలయాల ప్రగతికి చేపట్టే పనులు అటవీ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ తదితర శాఖల సమన్వయంతో ఎలాంటి ఆటంకాలు కొనసాగేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.

దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటి నివేదిక సమర్పించిన తర్వాత యాదగిరిగుట్ట గర్భగుడి విమాన గోపురం స్వర్ణతాపడం, వేదపాఠశాల నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో గోవింద హరి ఛైర్మన్ గా రాయగిరిలో 20 ఎకరాల్లో 43 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వేదపాఠశాలను నిర్మించనుట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. సిద్ధమైన అన్నదాన సత్రాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంతి సురేఖ తెలిపారు.

యాదగిరి గుట్ట వద్ద ఇండియాలోనే అతి పొడవైన లింక్ బ్రిడ్జ నిర్మాణంలియాదాద్రి దేవస్థానానికి రాకపోకల నిమిత్తం ఎగ్జిట్ ఫ్లై ఓవర్ పైనే ఆధారపడిన భక్తులకు నెట్వర్క్ ఆర్చ్ బ్రిడ్జ (ఎంట్రీ ఫ్లై ఓవర్) గొప్ప ఉపశమనం లభించనున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. మెకల్లై(%ఎవఘ్శ్రీశ్రీశీఎ%) స్టీల్ తో నిర్మించనున్న 64 మీటర్ల ఈ ఫ్లై ఓవర్ ఇండియాలోనే రెండవ అతి పొడవైన బ్రిడ్జ కావడం తెలంగాణకు ప్రత్యేకతను తెచ్చి పెడుతుందని మంత్రి అన్నారు. 3 నెలల్లో ఈ లింకింగ్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టేలా మంత్రి సురేఖ దిశా నిర్దేశం చేశారు.


కచ్చితమైన ప్రణాళికతో కీసరగుట్ట దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి గారి సూచనల ప్రకారం రామప్ప దేవాలయం స్ఫూర్తితో కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి దేవస్థానం, నాట్యమండపం, పరిసరాలను తీర్చిదిద్దాలని సూచించారు.



దేవాలయం చుట్టూ ఉన్న లక్ష్మీనరసింహా, ఆంజనేయ, నాగదేవతల ఆలయాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి అభివృద్ధి పనులతో సంబంధమున్న ఆయా శాఖలకు పంపి ఆమోదం తీసుకోవాలన్నారు. శ్రావణమాసం, కార్తీక మాసాల్లో విశేషంగా భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నందున భక్తుల తాకిడిని తట్టుకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. దేవాలయ ప్రాశస్త్యాన్ని వివరించే పుస్తకాల ముద్రణతో పాటు వెబ్సైట్ ను ఆధునీకరించాలని సూచించారు. దీర్ఘకాల మనగలిగేలా, భక్తులు, పర్యాటకులను ఆకట్టుకునేలా పర్యావరణహిత విధానాలను అనుసరిస్తూ పటిష్టంగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. శ్రీరాముడు ప్రతిష్టించినట్లుగా చెప్పబడుతున్న కీసరగుట్ట దేవాలయంలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్టించాలని సూచించారు. కులవృత్తులు, మహిళాసంఘాల సభ్యులకు దేవాదాయ శాఖ తరఫున ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. చేర్యాల నకాషీ చిత్రకళ, పోచంపల్లి చేనేత, పట్టు వస్త్రాల స్టాళ్లను ఏర్పాటు చేసే దిశగా కళాకారులను ప్రోత్సహించాలని సూచించారు. సవరణలతో కూడిన మాస్టర్ ప్లాన్ పై సమీక్ష అనంతరం సీఎం కి సమర్పించి వెంటనే పనులను ప్రారంభించనున్నట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

గోదావరి నదీ తీరంలోనే భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కొలువై ఉన్నందున నదికి వరదలు వస్తే ఆ ముంపు ప్రభావం లేకుండా పలు దశల్లో చేపట్టిన పనుల వివరాలను కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి వివరించారు. ఈ దిశగానే అభివృద్ధి పనులు చేపట్టాల్సిందిగా మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలు, మహాపుష్కరాల సమయంలో లక్షలాదిగా వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేపట్టాల్సిందిగా సూచించారు. యాదగిరి గుట్టతో పాటు భద్రాచలంలోనూ పూజా కార్యక్రమాలకు పూలు, తులసి వంటి పవిత్ర పత్రాలను బయటి నుంచి కొనకుండా దేవాలయ భూముల్లోనే వాటి పెంపకం చేపట్టేలా ఉద్యానవన శాఖ సహకారం తీసుకోవాలన్నారు. దేవాలయ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ వివరాలను అధికారులు మంత్రికి వివరించారు. దేవాలయాన్ని ఆనుకుని ఉన్న రోడ్డు విస్తరణలో భాగంగా కుసుమ హరనాథ దేవాలయం దెబ్బతినే పరిస్థితులుంటంతో ప్రత్యామ్నాయ మార్గాలను మంత్రి సురేఖ





సూచించారు. దీని చుట్టూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వపరంగా అవసరమైన సహకారం అందించాలన్నారు. రాముడు దక్షిణ భారతదేశంలో తిరుగాడిన ప్రాంతాల వివరాలను వివరిస్తూ డిజిటల్ మ్యూజియం ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదించగా మంత్రి సురేఖ ఆమోదం తెలిపారు. ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు నిమిత్తం మంత్రి సీతక్కతో చర్చిస్తానని అన్నారు. అన్ని ప్రముఖ దేవాలయాల్లో ఆకర్షణీయమైన లైటింగ్, ఫౌంటెన్స్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**పర్యాటకశాఖ, దేవాదాయ శాఖ సంయుక్తంగా మూడు సర్క్యూట్లలో విఐపి దర్శన సదుపాయం**

సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు పర్యాటకశాఖ, దేవాదయ శాఖ సంయుక్తంగా మూడు సర్క్యూట్లలో భక్తులకు విఐపి దర్శన సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. పైలట్ ప్రాజెక్టుగా అమలుచేస్తున్న ఈ కార్యక్రమం విజయవంతమైతే మరిన్ని రూట్లలో ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని తెలిపారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కొమురవెల్లి ఒక సర్క్యూట్ గా, మన్యంకొండ, శ్రీరంగపూర్, జోగులాంబ దేవాలయం, అమ్మపల్లి దేవాలయం ఒక సర్క్యూట్ గా, డిచ్ పల్లి దేవాలయం, బాసర, కామారెడ్డిలో ప్రముఖ దేవాలయాలు ఒక సర్క్యూట్ గా భక్తులకు విఐపి దర్శన సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ సౌకర్యాన్ని వినియోగించుకునే భక్తులకు సంబంధిత దేవాలయ మొమెంటో అందించి, శాలువాతో సత్కరించనున్నట్లు అధికారులు మంత్రికి స్పష్టం చేశారు. గైడ్, వీడియోగ్రాఫర్, ఫోటోగ్రాఫర్ లు విఐపి భక్తులకు సేవలందించనున్నట్లు కమిషనర్ హన్మంతరావు మంత్రి సురేఖకు వివరించారు.

## గణనాథునికి పూజలు, అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు సొంటి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 18:( నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గంలో 11వ రోజు గణేష్ నవరాత్రుల సందర్భంగా గాజుల రామాపురం, సూరారం డివిజనల్ లో ఆయా కాలనీలలో గణేష్ మండపంలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అన్నదాన కార్యక్రమంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి పాల్గొన్నారు



## రాష్ట్రంలో ప్రజల దృష్టిని

# మళ్ళించే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నాడు

■ **మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపణ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో ప్రజల దృష్టిని మళ్ళించే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నాడు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఏవీ నెరవేర్చలేదు. తొమ్మిది నెలలైనా ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదు. జాబ్ క్యాలెండర్ తూతూ మంత్రంగా ప్రకటించారు. తెలంగాణ సుపరిపాలన లేదు..దరిద్రపు పాలన నడుస్తోంది ఈ ప్రభుత్వం రుణ మాఫీ చేసింది కేవలం 17వేల 933 కోట్లు మాత్రమే. ఎంత మంది రైతుల ఖాతాల్లో డబ్బులు పడ్డాయనేది ఇంత వరకు ప్రకటించలేదు. రుణ మాఫీ పచ్చి మోసం,దగా.

ఇచ్చిన హామీలు చర్చకు రావొద్దనే రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు. సునీల్ కనుగోలు స్క్రిప్ట్ ప్రకారమే తిట్ల పురాణం...హైడ్రా డ్రామాలు. అర్హత లేని వాళ్ళు అందలం ఎక్కారు. ఇందిరమ్మ రాజ్యంలో అవినీతి కుటుంబ పాలన, దందాలు నడుస్తున్నాయి పార్టీ ఫిరాయింపులపై రాహుల్ గాంధీది ఒక విధానం...రేవంత్ రెడ్డికి ఇంకో విధానమా. హైడ్రా పేరుతో భయపెట్టి వసూళ్ల దందా చేస్తున్నారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ కు బ్రాండ్ అంబాసిడర్. తమ్మిడి కుంట ఎఫ్ టీఎల్ లో ఉన్న ఎన్ కన్వెన్షన్ ను కూలగొట్టిన సిపాయి హిమాయత్ సాగర్ లో ఉన్న ఆనంద కన్వెన్షన్ ఎందుకు కూల్చలేదు.




నాగార్జునను 400 కోట్లు డిమాండ్ చేశారు...ఇవ్వనందుకే కూల్చారని ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ నాయకుల ఫామ్ హౌజ్ లను కూల్చరు. ఫ్యూచర్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారు. ప్రజా పాలన నడుస్తలేదు...ప్రతిపక్ష ఎమ్మెల్యేల మీద కేసులు పెడుతున్నారు. కెసిఆర్, కేటీఆర్ తో పాటు మా నాయకుల వ్యక్తిత్వాల మీద సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ లు పెడుతున్నారు. రేవంత్ టీమ్ లో ఉండి ఫేక్ న్యూస్ లు పెడుతున్న వారిని కెసిఆర్, కేటీఆర్ వదిలిపెట్టినా నేను వదిలి పెట్టను.

# కరప్షన్లకు నిలయం నాగారం మున్సిపల్..?

- నాగారం మున్సిపల్ సాక్షిగా అక్రమ నిర్మాణాలు.
- షెడ్లు కట్టాలంటే పాలకవర్గాలకు రూ.లక్షలు తడపాల్సిందే..?
- షెడ్లకు ఒకరేటు.. సెల్లార్లకు మరొక రేటు ?
- ఇంటి నెంబరుకు రూ.లక్షల దోపిడీ ఇదీ నాగారం మున్సిపల్ తీరు
- మున్సిపల్ అధికారులను వివరణ కోరితే అడ్డగోలుగా సమాధానాలు
- అనుమతులు బలాదూర్.. నిర్మాణం ఆకాశానికి అందేలా...
- మున్సిపల్ అధికారి ఆడిందే ఆట.. పాడిందే పాట.. ఆయన రూటే సపరేటు..
- అక్రమ షెడ్లు నిర్మాణాలపై ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే లేడు.. ఇది సంగతి..!?










**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, సెప్టెంబర్ 18,(నవభూమి):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపాలిటీ రాంపల్లి చెర్లపల్లి రోడ్, నాగారం ఆర్ టీ సి కాలనీలో హనుమాన్ టెంపుల్ ప్రక్కన అక్రమ నిర్మాణం ఒకటి.. చర్లపల్లి మెయిన్ రోడ్‌లో కమర్షియల్ షెడ్ల నిర్మాణం ఏదేచ్ఛంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ అక్రమ షెడ్ల నిర్మాణాలపై అనేకసార్లు ఫిర్యాదులు వచ్చిన కనీసం స్పందించిన పాపాన పోలేని మున్సిపల్ కమిషనర్. టౌన్ ప్లానింగ్ అధికారులపై నాగారం మున్సిపల్ ప్రజలు మండిపడుతున్నారు. స్థానిక ప్రజలు చిన్న రేకుల షెడ్లు వేసుకుంటేనే అనుమతులు లేవంటూ హడావిడి చేస్తూ నేలమట్టం చేస్తారు కానీ, అనేక బహుళ షెడ్ల నిర్మాణాలు, అక్రమ బహుళ అంతస్తులు కడుతుంటే కమిషనర్ కళ్ళు ఆకాశానికి ఉన్నాయా.. లేక కనిపించకుండా పోయాయా.. అని స్థానికులు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఈ అక్రమ షెడ్ల నిర్మాణాలపై ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో ఎన్నో పర్యాయాలు ఫిర్యాదు చేసినా స్థానిక కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరం.

నాగారం మున్సిపాలిటీ రాంపల్లి నివాసాల ప్రాంతాన్ని ఏకంగా ఇండస్ట్రియల్ జోన్‌గా మార్చి అధికారుల కనుసన్నల్లో అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. అవునా.! అంటూ తూతూ మంత్రంగానే నోటీసులు జారీ చేస్తూ షడ్ల యజమానులకు వంత పాడుతూ వారి ద్వారా అందినకాడికి దండుకుంటూ.. మీ పనులు మీరు చేసుకోండి అనే రీతిలో షెడ్లకు అనుమతులు ఇస్తూ అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తు పూర్తి చేసుకున్న వైనం. నాగారం మున్సిపల్ పరిధిలో పరిపాటుగా జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలు. ఈ వ్యవహారంపై బడా నాయకుల అండదండలతో పెట్రేగి పోతూ ఇక అధికారులు మారరు? అక్రమార్కులు ఆగవు? అన్న చందంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే నాగారం మున్సిపల్ లోని నివాస ప్రాంతం ఐనా మెయిన్ రోడ్డు ను ఇండస్ట్రియల్ జోన్లు వారీగా అక్రమ షెడ్ల నిర్మాణం జరుగుతుందని గతంలో ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం శూన్యం. ఈ అక్రమ నిర్మాణదారుడి దుర్బుద్ధికి మున్సిపల్ పరిధిలోని అధికారులు వంతాసుపలుకుతున్నారా? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ షెడ్ల నిర్మాణాలు ఇలాగే కొనసాగితే ఇదే మునిసిపల్ పరిధిలో ఎన్నో అక్రమ షెడ్ల నిర్మాణం జరుపుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా అధికారులు గండి కొట్టుతున్నారు. ఈ అక్రమ షెడ్లు నిర్మాణాల నుంచి అధికారులకు ఏమైనా ఆమ్యామ్యాలు ముట్టాయా అని స్థానిక ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇంతగా అక్రమ షెడ్ల నిర్మాణాలు జరిగినా అధికారులు మాత్రం ఇటు వైపు కన్నెత్తైన చూడకపోవడం విడ్డూరం. ఎందుకంటే వాళ్లు ప్రభుత్వ అధికారులు కాబట్టి!?

ఇకనైనా మారకపోతే సదరు మునిసిపల్ అధికారుల పై, అక్రమ నిర్మాణ షెడ్ దారుని పై అక్రమ బహుళ అంతస్తుల భవనాలపై ఉన్నతాధికారుల వద్దకు తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ అక్రమ షెడ్లు నిర్మాణాల పై బహుళ అంతస్తుల భవనం పై పలుమార్లు స్థానిక కమిషనర్ ను వివరణ కోరగా అవునా నాకు తెల్వదు చూస్తా అని చెప్పుకుంటునే రోజులు గడుపుతూ అక్రమ షెడ్లు నిర్మాణాల యజమానులకు వంత పాడుతూ వారి షెడ్లు నిర్మాణాలను పూర్తి చేయించడం ఎంతవరకు సమంజసం అని స్థానిక ప్రజలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శేరిలింగం పల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని రామకృష్ణ నగర్ రోడ్ నెంబర్ 7 లో జయనగర్ లలో ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపాలను కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, నిమ్మల సంతోష్ రావు లు దర్శించుకున్నారు. అనంతరం గణేశునికి ప్రత్యేక పూజల తోపాటు అన్నప్రసాద కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

- గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహణ



**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి:** సూర్య నగర్ కాలనీ ఫేస్ టు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ
ముఖ్య అతిథి: కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్ నగర్ కార్పొరేటర్
లడ్డు వేలం :611116/ ఆరు లక్షల పదకొండు వేల నూట పదహారులు
కలశం వేలం : 101116/ అక్షరాల ఒక లక్ష ఒక వేయి నూటపదహార్లు
శేష వస్త్రాలు : 53116/యాభై మూడు వేల నూట పద హార్లు
లడ్డు గ్రహీత: మద్దెలవెంకటేష్ గౌడ్ పద్మ
కలశం గ్రహీత: ఆర్ల ఐలయ్య సుజాత



శేష వస్త్రాలు గ్రహీత : దేప వెంకట్ రెడ్డి అనూషా

కాలనీ అధ్యక్షులు కాసర్ల మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం సాయంత్రం ప్రతిరోజు వేదమంతులతో పూజలు అందుకున్న గణనాధుని లడ్డు కలశం శేష వస్త్రాలు కైవసం చేసుకున్న వారికి ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కొనియాడారు ఇదే రోజు గణపతి శోభాయాత్ర ఘనంగా నిర్వహిస్తున్నాము ఈ కార్యక్రమానికి కాలనీవాసులు మొత్తం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తున్నందుకు ధన్యవాదాలు గణపతి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా ఘనంగా నిర్వహించాము గణపతి ఆశీస్సులు ఈ కాలనీవాసులు అందరిపై ఉండాలని కొనియా డారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు జి వెంకట్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ దొండ నర్సిరెడ్డి జనరల్ సెక్రెటరీ బద్దం మహేందర్ రెడ్డి ట్రెజరర్ ఎం వంశీధర్ రెడ్డి కుటుంబ సమేతంగా గణనాథుడి విమర్జన కార్యక్రమం చేశాము

# స్వేచ్ఛత హీ సేవా స్కూల్ పిల్లతో స్వచ్ఛ ప్రతిజ్ఞ, మానవహారం, ర్యాలీ

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 18(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ పరిధిలో , స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా స్కూల్స్ లయందు స్కూలు పిల్లలతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించినారు , స్కూలు పిల్లలతో స్వచ్ఛత మానవహారం నిర్వహించారు, అదేవిధంగా స్కూలు పిల్లలతో స్వచ్ఛత ర్యాలీని చేయించారు ఈరోజు మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు అక్టోబర్ 2 స్వచ్ఛత హి సేవ 2024 వరకు జరగబోయే కార్యక్రమాల గురించి వార్డ్ ఆఫీసర్స్ అందరికి మీటింగ్ ద్వారా వివరించారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎస్ సునంద,టిపిఓ సంజన, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, సానిటరీ ఇన్స్పెక్టర్స్ రామచందర్, అంజయ్య, అన్ని వార్డుల వార్డ్ ఆఫీసర్స్, జవాన్లు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు












# కేసీఆర్ హయాంలో పరుగులు పెట్టిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎంఈల) అభివృద్ధి

- ఎంఎస్ఎంఈ పాలసీలో అధికారికంగా ఒప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- టీఎస్ఐపాస్, పరిశ్రమలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహం కారణంగానే మెరుగైన ఫలితాలు
- కేసీఆర్ చరిత్ర చెరిపేస్తే చెరిగిపోయేది కాదన్న కేటీఆర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 18, నవభూమి ప్రతినిధి**– పదేళ్ల కేసీఆర్ పరిపాలనలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఎంఎస్ ఎమ్ఈరంగం అభివృద్ధిలో పరుగులు పెట్టిందని కేటీఆర్ చెప్పారు. ఇది తాను చెబుతున్న లెక్క కాదని స్వయంగా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారికంగా లెక్కలతో సహా వివరించిందన్నారు. కేసీఆర్ పై బురద చల్లాలని తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ లెక్కలు మాత్రం అబద్దాలు చెప్పావని కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తక్కువ చేసి చూపాలని ఎంత ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదన్నారు. ఇవ్వాళ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన ఈరోజు విడుదలైన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఎం ఎస్ ఎం ఈ పాలసీలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రస్తావించిన అంశాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెట్టిందనటానికి కాంగ్రెస్ చెప్పిన లెక్కలే నిదర్శనమన్నారు. గత పదేళ్లలో (%మీవీజు%) ల వృద్ధి రేటు 11 శాతం నుంచి 15 శాతం ఉందని ప్రభుత్వమే ఒప్పుకుందని కేటీఆర్ చెప్పారు. 2018-2023 మధ్యలో టీఎస్ఐపాస్ ద్వారా పెరిగిన సగటు పెట్టుబడులు 115 శాతం ఉన్నాయి. జీఎస్డీపీలో ఎంఎస్ఎంఈల వాటాలో 10 శాతం వృద్ధి చెందింది. ఏటా ఎంఎస్ఎంఈల సంఖ్య 15 శాతం పెరిగింది. ఎంఎస్ఎంఈల కారణంగా ఉపాధి 20 శాతం పెరిగింది. ఎంఎస్ఎంఈల్లో ఎస్సీ, ఎస్టీ మహిళలు 30 శాతం ఉద్యోగాలు పొందారు. 2020-2023 మధ్యలో అతి తక్కువ ఎంఎస్ఎంఈలు మూసివేయబడ్డ రాష్ట్రం తెలంగాణ. ఇవి బీఆర్ఎస్ చెబుతున్న లెక్కలు కాదని...కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన లెక్కనేనని కేటీఆర్ చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీఎస్ఐపాస్ వంటి ప్రగతిశీల విధానాలు, చిన్న పరిశ్రమలకు ఇచ్చిన ప్రోత్సాహకాలతోనే ఈ అద్భుత ప్రగతి సాధ్యమైందన్నారు. కేసీఆర్ తక్కువ చేయాలనుకొని కురచ బుద్ధితో విమర్శలు చేసినంతా మాత్రాన నిజాలు దాగవని అన్నారు. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు అన్నది ఎంత నిజమో.. కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడన్నది అంతే నిజమని కేటీఆర్ అన్నారు. ఇదే విషయాన్ని రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వమో ఒప్పుకోకతప్పదని చెప్పారు.

# మీడియా సంస్థలు విశ్వాసాన్ని కోల్పోతే సమాజంలో మనుగడ సాధించలేవు

- టీయూడబ్ల్యూజే అధ్యక్షులు విరాహత్ అలీ
- ప్రజల ఆకాంక్షాలకు ప్రాధాన్యత ఇస్తూ, నోరులేని గొంతుకలకు గొంతుకగా నిలబడాల్సిన అవసరం ఉంది
- ప్రస్తుతం సోషల్ మీడియా విప్లవం కొనసాగడం శుభ పరిణామం
- భావ ప్రకటన స్వేచ్ఛకు కూడా రాజ్యాంగంలో కొన్ని పరిమితులు, ఆంక్షలు ఉన్నాయనే విషయాన్ని విస్మరించరాదు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే మీడియా సంస్థలు సమాజంలో మనుగడ సాధించలేవని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో 'పీపుల్ మీడియా పాయింట్' ఛానెల్ లోగో, కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నేడు సమాజంలో మీడియాపై రకరకాల చర్చ జరుగుతుందన్నారు. ముఖ్యంగా బడా పెట్టుబడిదారులు, రాజకీయ నేతలు, పారిశ్రామిక వేత్తల చేతుల్లోకి మీడియా సంస్థలు వెళ్లిపోవడంతో, సామాన్యులకు వార్తల్లో సరైన ప్రాధాన్యత దక్కడం లేదనే విమర్శలు వస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల ఆకాంక్షాలకు ప్రాధాన్యత ఇస్తూ, నోరులేని గొంతుకలకు గొంతుకగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. యాజమాన్యాల వ్యక్తిగత ఎజెండాలు, ఆంక్షలతో జర్నలిస్టులు స్వేచ్ఛగా వారి భావాల్ని వ్యక్తం చేయలేక పోతున్నారని విరాహత్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియా విప్లవం కొనసాగడం శుభ పరిణామం అయినప్పటికీ, భావ ప్రకటన స్వేచ్ఛకు కూడా రాజ్యాంగంలో కొన్ని పరిమితులు, ఆంక్షలు ఉన్నాయనే విషయాన్ని విస్మరించరాదని ఆయన సూచించారు. అసంఘటిత కార్మికుల గొంతుకగా 'పీపుల్ మీడియా పాయింట్' సంస్థ యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించడం మంచి పరిణామమని ఆయన స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఛానెల్ నిర్వాహకులు సంపత్ రెడ్డి, రాజిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కిరణ్, కృష్ణ సాగర్, అసంఘటిత కార్మికుల ఉద్యమ నాయకురాలు అనిత తదితరులు పాల్గొన్నారు.



# గణేశుని పూజల్లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్ గొట్టేముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** వినాయక చవితి మహోత్సవం సందర్భంగా బుధవారం శేరిలింగంపల్లి నియోజక వర్గం వివేకానంద నగర్ డివిజన్ ఆర్పి కాలనీ, రామకృష్ణ నగర్, సుమిత్రనగర్ తదితర వినాయక మండపాన్ని శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గొట్టి ముక్కల వెంకటేశ్వర రావు లు సందర్శించారు. అనంతరం వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్పొరేటర్లు-కాంగ్రెస్ నాయకుల పరస్పర విమర్శలు




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్18( నవభూమి ప్రతినిధి)** బిఆర్ఎస్ కార్పొరేటర్లు లుచ్చా గాళ్ళు. శ్రీశైలం అన్న పెట్టిన రాజకీయ బిక్ష తో బతుకుతున్న మీరు ఇయ్యాల అన్ననే విమర్శిస్తారా అన్నం పెట్టిన అన్నకే సున్నం పెడతారా., కుత్బుల్లాపూర్ అభివృద్ధికి పునాది వేసిందే శ్రీశైలం అన్న.. ఉమ్మడి రాష్ట్రంలోనే ఇండిపెండెంట్ గా గెలిచిన చరిత్ర శ్రీశైలం అన్నిమ్మిక్కులు చేసి గెలిచిన చరిత్ర మీది, ఫోర్జరీలు చేసి జైలుకు వెళ్లినచరిత్రమీదిగుంజాశ్రీనివాస్. పోలీసులు కొడితే, అమ్మా, అయ్యా అంటూ బయటికి ఉరికొచ్చినోడు కూడా ఎగిరెగిరపడుతుండు.. ఇదే సురేష్ రెడ్డి శ్రీశైలం అన్న కారు డోర్ తీసిన రోజులు మర్చిపోయిండా.. శ్రీశైలం అన్న పుణ్యమా అని కార్పొరేటర్ గెలిచిండు. గత ఎన్నికల్లో ప్యాకేజ్ లు తీసుకున్న దొంగవు.. నీ స్థాయి తెల్సుకొని మాట్లాడు – శ్రీధర్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు.

# మోడీ డౌన్ డౌన్.. రాహుల్ గాంధీకి, బిజెపి నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని నినాదాలు




**హైదరాబాద్,సెప్టెంబర్ 18, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం ఆధ్వర్యంలో, సీఎల్పీ నేత పార్లమెంటు మెంబర్ ప్రతిపక్ష నేత, రాహుల్ గాంధీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మోడీ నాయకులకు నిరసనగా, నాంపల్లి హైదరాబాద్ బిజెపి ఆఫీస్ మీద దాడికి ప్రయత్నించిన కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ యాతాకుల ప్రమోద్ కుమార్, పత్తి కుమార్ మహిళలు కార్యకర్తలు పాల్గొని మోడీ డౌన్ డౌన్ రాహుల్ గాంధీ కి, బిజెపి నాయకులు,వెంటనే క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు

# కూకట్‌పల్లి రాందేవ్‌రావ్ హాస్పిటల్‌కు అరుదైన పురస్కారం

- ఇండియాలోని మొదటి వంద హాస్పిటల్స్‌లో ప్రముఖ స్థానం
- తెలంగాణలోనే మొదటి నాలుగు హాస్పిటల్స్‌లో రాందేవ్ రావ్‌కు పురస్కారం లభించడం గర్వంగా ఉంది







**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** ఎన్ఎబిహెచ్ డిజిటల్ హెల్త్ స్టాండర్డ్స్ లో కూకట్ పల్లి రాందేవ్ రావ్ హాస్పిటల్ కి ఇండియా లోనీ మొదటి వంద హాస్పిటల్స్ లో ప్రముఖ స్థానం సాధించి అరుదైన పురస్కారాన్ని అందుకుంది. ఢిల్లీలోని అశోక్ హెూటల్ లో నిర్వహించిన ఓ ఈవెంట్లో ఈ అరుదైన పురస్కారాన్ని ఎన్ఎబిహెచ్ సీఈఓ చేతుల మీదుగా రాందేవ్ రావు హాస్పటల్ క్వాలిటీ జనరల్ మేనేజర్ క్రాంతి కుమార్ అందుకున్నారు. ఈవెంట్లో భారతదేశం మొత్తంలో మొదటి వంద ఆసుపత్రులను ప్రశంసించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, సీఈవో డాక్టర్ యోబు లు మాట్లాడుతూ తెలంగాణ లోనే మొదటి నాలుగు హాస్పిటల్స్ లో రాందేవ్ రావ్ హాస్పిటల్ కు అరుదైన పురస్కారం లభించడం గర్వంగా ఉందన్నారు. అందులో కూకట్ పల్లిలో రాందేవ్‌రావు హాస్పిటల్ రజిత పతకం సాధించడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇంతటి అరుదైన గుర్తింపును పొందడం ఎంతో గర్వించ తగిన విషయం అని హాస్పటల్ యాజమాన్యం విక్రమ్ దేవ్ రావు, మీరా రావు, అపర్ణ, ప్రశాంత్ రావు లు తెలిపారు. హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ ఇంతటి అరుదైన గుర్తింపును పొందటానికి సహకరించినటువంటి హాస్పటల్ యాజమాన్యానికి ముఖ్యం గా క్వాలిటీ కంట్రోల్ టీం జనరల్ మేనేజర్ క్రాంతికుమార్ కి, భారతి కి, ఐటీ సర్వీస్ మేనేజర్ రవీందర్ కి, గోపి కృష్ణ కి, ఉమశంకర్ కి, ఆసుపత్రి సిబ్బంది ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# రుణమాఫీ అంకెల గారడీ.. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

- రైతు భరోసానే రుణమాఫీగా చూపించిన ముఖ్యమంత్రి రేవంత్ - మాజీ మంత్రి కొప్పుల













**హైదరాబాద్, సెప్టెంబర్ 18, నవభూమి ప్రతినిధి–** మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో రుణమాఫీ కాని రైతులకు మద్దతుగా జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నుండి రుణమాఫీ కానీ రైతులతో కలిసి జిల్లా కలెక్టరేట్ గారిని వినతి పత్రంతో పాటు రుణమాఫీ కానీ రైతుల వివరాలకు సంబంధించిన పత్రాలను అందజేశారు..

ఈ కార్యక్రమంలో కోరుట్ల శాసన సభ్యులు సంజయ్ కుమార్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, డిసిఎంఎస్ ఛైర్మన్ ఎల్లకాలం శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, జెడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, పలువురు ప్రజాప్రతినిధులు రుణమాఫీ కానీ రైతులు పాల్గొన్నారు ..

ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలను ఇచ్చి చేతులు ఎత్తేసిన పరిస్థితి కనిపిస్తుంది..! రూ. 2 లక్షల రుణమాఫీ గెలిచిన వెంటనే (డిసెంబరు 9) రైతుల అందరికీ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోట గొప్పలు ప్రజలు చెప్పిన విషయం అందరూ విన్నారు.!

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి, కేవలం 40 శాతం రైతులకు రుణమాఫీ చేసి, రాష్ట్రంలో మొత్తం మంది రైతులకు రుణమాఫీ చేసినం అని ఖమ్మం మీటింగ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు దులుపుకున్నాడనీ కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు.. ముఖ్యమంత్రి ఏమో మొత్తం రైతులకు రుణమాఫీ చేసినం అంటున్నాడు.. ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, వ్యవసాయ శాఖ అధికారులు ఇగో ఇస్తం అదిగో ఇస్తం అని మాటలు చెబుతున్నారు..! ఇది ఎంత వరకు నిజం..! మీరు ఇస్తరా ఇవ్వరా.. మీరు చెప్పిన మాటలు నిలబెట్టుకుంటారా నిలబెట్టుకోరా అని ప్రశ్నించారు..

420 హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా, ఆరు గ్యారెంటీల్లో ఒక్క ఫ్రీ బస్సు తప్పా మిగత గ్యారెంటీ ఒక్క దానిని అమలు చేయకుండా, గత ప్రభుత్వాన్ని కెసిఆర్, కెటిఆర్ ను తిట్టడం తప్పు మీకు ఇంకో పని లేదు..,!

జగిత్యాల జిల్లా కేంద్రంగా ఈ రోజు ప్రశ్నిస్తున్నాం,

ఈరోజు వేలాది మంది రైతులు ఆవేదన తో ఉన్నారు..! వందలాది మంది రైతులు ఈరోజు కలెక్టర్ కార్యాలయం వచ్చి వినతి పత్రాన్ని కలెక్టర్ గారికి సమర్పించారు..

రైతులు బ్యాంకులు, ఏఓ ఆఫీస్ ల చుట్టూ తిరుగుతున్నారు..!

ఆరోజు మీరు చెప్పారా.. రుణమాఫీ ఇన్ని నిబంధనలు అంటాయని, ఇంటికి ఒక్కరికీ అని, రేషన్ కార్డు ఉన్నవారికే రుణమాఫీ అని, రేషన్ కార్డు వద్దని ముఖ్యమంత్రి అంటాడు.. రేషన్ కార్డు కావాలని బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు అంటున్నారు..

అసలు కాంగ్రెస్ పార్టీ కి ముఖ్యమంత్రి కి ఒక విధానం అంటూ ఉన్నదా అని ప్రశ్నించారు.. ముఖ్యమంత్రి మొత్తం రుణమాఫీ అయిందంటాడు.

ఆనాడు బీఆర్ఎస్ సర్కారు 2018లో రూ.లక్ష వరకు రుణమాఫీకి 36.68 లక్షల లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నాం..!

కాంగ్రెస్ ప్రభుత్వం 23 లక్షల మంది రైతులకు 17 వేల కోట్లు రుణమాఫీ కింది మీరు ఇచ్చింది..! మీరే చెప్పింద్రు కాదా మొత్తం 49 లక్షలు రైతులు అని, మీరు ఇచ్చింది 26 లక్షల రైతుల పరిస్థితిని ఏంటి..?

మా హయాం హయాం కంటే, కాంగ్రెస్ పాలనలో రుణమాఫీ పొందే రైతుల సంఖ్య 13 లక్షలు తగ్గింది..!

డిసెంబర్ 9. తేదీన తీసుకోమని చెప్పితిరి, రుణమాఫీ పోయింది, ఇంకో 15 రోజుల్లో పొలాలు కోతలు వస్తాయి రైతు భరోసా గురించి ఊసే లేదు..

అన్ని మాయ మాటలు దొంగ మాటలు.. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ కి ఇచ్చిన పైసలు ఎక్కడివో రైతులకు తెలియదా.. కెసిఆర్ ఇచ్చిన రైతు బంధు పైసలే రుణమాఫీ కి 17 వేల కోట్ల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకొని 2 లక్షల రుణమాఫీ చేసినం అని బడాయి కొడుతున్నారు. రైతులను మభ్య పెడుతున్నారు, మోసం చేస్తున్నారు ఇది తగదు.. రైతు లేనిదే రాజ్యం లేదు ..! రైతు ఏడ్చినా రాజ్యం బాగు పడలేదని గుర్తు చేశారు..!

బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఆడుతున్నాం... వందశాతం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేసారు.. లేని పక్షంలో ఈ రైతు ఉద్యమం ఆగదు.. రైతు ఆవేదనను మీరు ఆపలేరు. ఎందుకు కంటే, రైతులు వాళ్ళు ఓపిక తో ఉన్నరు.! విసిగి విసిగి వేసారి ఉన్నారు.. వీరి పట్ల నిర్లక్ష్యంగా ఉంటే పరిమాణాలు తీవ్రంగా ఉంటుంది హెచ్చరించారు..

# కిన్నెర ఆర్ట్ థియేటర్స్, అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియంలో, పద్మవిభూషన్, నటసమ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి మహోత్సవం




**ఖైరతాబాద్ సెప్టెంబర్ 18 (నవభూమి ప్రతినిధి ),** కిన్నెర ఆర్ట్ థియేటర్స్ అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియం లో, పద్మవిభూషన్, నటసమ్రాట్ అక్కినేనినాగేశ్వరరావు శతజయంతి మహోత్సవం. మూడురోజుల కన్నుల పండగగా జరపాలని కిన్నెర ఆర్ట్ థియేటర్స్ అధినేత రఘురాం ఆలైడ్ ఆర్టిస్ట్ ఆడిటోరియం జనరల్ సెక్రటరీ కామేశ్వరరావు కందర్ప తెలియజేశారు ఈ రోజులలో ప్రముఖ నటుడు సుమన కూడా 20 డేట్ కి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలీజేశారు గత ఏడాది కాలంగా మా ఆడిటోరియంలో లలిత కళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నాము ఇక్కడ కార్యక్రమాలు ప్రజలు కు మంచి అనుకలంగా ఏర్పాటు చేశామని తెలిపారు అలాగే బెస్ట్ ప్రైసెస్ లో హిమాయత్ నగర్ మైన్ రోడ్ కే ఉండటం వలన ఏకువంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం నిర్వహించుకోవాలని కోరారు. రేలంగి నరసింహారావు ప్రముఖ సినీ దర్శకులు. సిరిష్ట అతిథి శ్రీ బి. రాజగోపాలరావు డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తెలంగాణ రాష్ట్రంవోలేటి పార్వతీశం ప్రముఖ సాహితీవేత్త గౌరవ అతిథి శ్రీ బి.జె. ఆనంద్ కుమార్ అధ్యక్షులు, ఎవఐ. స్టూడియో అక్కినేని ఆత్మీయ పురస్కారం సందర్భంగా ఏర్పాటు చేసిన సినీ సంగీత విభావరి శ్రోతలను మరింత అలరించాయి శ్రీ వై. ఎస్. రామకృష్ణవ్యాఖ్యాత శ్రీమతి లలిత నేమాన









# మల్లయ్య నగర్ కాలనీ, రికార్డ్ ధర పలికిన గణపతి లడ్డు


## వేలంపాటలో మూడున్నర లక్షలకు దక్కించుకున్న అడప స్వామి






**మేడిపల్లి, నవభూమి, సెప్టెంబర్ 18–** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్లయ్య నగర్ కాలనీలో వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. చివరి రోజు నిర్వహించిన లడ్డు వేలంపాట పోటాపోటీగా సాగి రికార్డ్ ధర పలికింది భక్తుడు అడప స్వామి 3,56,999 రూపాయలకు సోంతం చేసుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు ఆధ్యంతం వైభవంగా జరిగాయి లంభోదరుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. లడ్డు రికార్డ్ ధర పట్ల నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. కోలాటం, ఆటా పాటాలతో ఊరేగింపు కార్యక్రమంతో నిమజ్జనం చేశారు

# సంగారెడ్డిలో టిపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ఘనంగా జరిగాయి



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 18 (నవభూమి ప్రతినిధి),** సంగారెడ్డి పట్టణంలో బుధవారం గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గణేష్ విగ్రహాన్ని గంగమ్మ గుడి కి చేర్చారు. ఈ కార్యక్రమాల్లో నిర్మల జగ్గారెడ్డి వారి కుటుంబ సభ్యులు పాల్గొని భక్తులను ఆనంద పర్చారు .యువతీయువకులు పదర్శించిన కోలాటాలు డప్పుల మోతలతో మార్మోగిపోయింది మహబూబ్ నగర్ చెరువు వరకు భక్తులు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు పోలీస్ వారు భక్తులకు ఎకువంటి ఆటంకాలు లేకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు చేశారు .గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ఘనంగా జరిగాయి.



# మహంకాళి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలు





**కూకట్ పల్లి నవభూమి ప్రతినిధి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం శంషుగూడ మహంకాళి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఆల్విన్ కాలనీ డివిజన్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద జరిగిన పూజలకు ముఖ్య అతిథిగా లాద్దే నాగరాజు హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లద్దే నాగరాజు మాట్లాడుతూ వినాయకుని కృపా కటాక్షాల వల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి ప్రభాకర్, అంబాల మహేష్ గౌడ్, రమేష్, లద్దే రాకేష్ మహంకాళి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గణనాధుని నిమజ్జన వేడుకలు నిర్వహించాలి: బీఆర్ఎస్ శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18( నవభూమి ప్రతినిధి)** గణపతి నవరాత్రుల ఉత్సవాల భాగంగా దుండిగల్ మునిసిపాలిటీ దుండిగల్ మల్లంపెట్ లో పలు యువజన సంఘాలు వారు ఏర్పాటు చేసిన మహా గణనాధులను దుండిగల్ బీఆర్ఎస్, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా మండపంలో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు...లి లిఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, ఆనంద్ కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తురి క్రిష్ణ, దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, నాయకులు హనుమంతు, మాదాస్ నవీన్, మాదాస్ నర్సింగ్ రావు, ఆకుల భరత్, మాదాస్ ఆదిత్య, సురారపు సాయి, మరియు యువజన నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



